రైతులను నట్టేటముంచిన కాంగ్రెస్

- రుణమాఫీ అటకెక్కించి, రైతు భరోసాకు రూ.3వేలు తగ్గించింది
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనలు, రాస్తారోకోలు
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవో, తాసీల్దార్లకు వినతి

కల్వకుర్తి, జనవరి 6 : రూ.2లక్షల రుణమాఫీ, ఏటా ఎకరాకు రైతు భరోసా పథకం ద్వారా రూ.15 వేలు ఇస్తామని డిక్లరేషన్‌ల పేరుతో హామీలు ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక రైతుల నోట్లో మట్టి కొట్టిందని ఆందోళన వ్యక్తం చేస్తూ సోమవారం మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపుమేరకు రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు కల్వకుర్తి పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. రైతుభరోసా, రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ ఆర్డీవో శ్రీనూనాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, పార్టీ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్ మాట్లాడుతూ.. రూ.2లక్షల రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలుచేయకుండా అటకెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు రూ.15వేలుఇస్తామని ప్రకటించి తీరా ఎకరాకి రూ.12వేలు ఇస్తామని కుంటిసాకులు చెబుతూ రైతులను నట్టేట ముంచే ప్రయత్నాలకు తెర తీస్తోందని మండిపడ్డారు. వానాకాలం రైతు భరోసా ఇవ్వ లేదని, ఇప్పుడు యాసంగికి ఇచ్చే విషమంలో రైతులకు పంగనామాలు పెట్టేవిధంగా ముఖ్యమంత్రి, మంత్రుల ప్రకటనలు ఉన్నాయని దుమ్మెత్తిపోశారు. అర్హతఉన్న ప్రతి రైతుకూ రుణమాఫీ ఇవ్వాలని, రైతు భరోసా వానాకలం, యాసంగికి కలిపి ఒకేసారి ఎకరాకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ప్రభుత్వంపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, మాజీ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు బావండ్ల మధు, సూర్యప్రకాశ్ రావు, మనోహర్‌రెడ్డి, వైస్ఎంపీపీ గోవర్ధన్, కిశోర్‌రెడ్డి, తాహేర్‌అలీ, శ్రీనివాసులు, పర్వతాలు, భగత్‌సింగ్, రంగారెడ్డి, శేఖర్‌రెడ్డితో పాటు రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పుట్టగతులుండవు

వెల్దండ, జనవరి 6 : ఎన్నికలకు ముందు రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మాట మార్చిన కాంగ్రెస్‌కు పుట్టగతులుండవని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం మండలకేంద్రం లో పార్టీ ఆధ్వర్యంలో రూ.15వేలకు బదులు రూ.12వేలు రైతు భరోసా ఇస్తామని మాటమార్చడం నిరసిస్తూ శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఉప తాసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీఉపసర్పంచ్ నిరంజన్, నర్సింహా, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, యూత్ అధ్యక్షుడు యాదగిరి, అశోక్, ప్రసాద్, ప్రభాకర్, శ్రీను, రవికుమార్, సైదులు, అంజయ్య, గిరి, మహేశ్, రమేశ్ తదితరులు ఉన్నారు.

రైతుల ధర్నా

పెంట్లవెల్లి, జనవరి 6 : మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుభరోసా కింద ఎకరాకు రూ.15 వేలకు బదులు రూ.12వేలను ఇస్తానని ప్రకటించి మోసగిస్తూ.. రైతు భరోసాను ఎకరాకు రూ.15నుంచి రూ.12వేలకు తగ్గించి ఇస్తాననడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ప్రతిఒక్కరికీ రూ.2లక్షల మేరకు రైతు రుణమాఫీ చేసి తీరాలని డిమాండ్ చేశారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులను రాజును చేస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక రైతులను రోడ్డుపైకి పడేసిందని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవురాజు, నాయకులు నరేందర్‌రెడ్డి, రఫీ, విజయరామారావు, సుమన్‌గౌడ్, డాక్టర్ బ్రహ్మం, నాగిరెడ్డి, అబ్దుల్‌హుస్సేన్, గోపినాయక్, బాలస్వామి పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో బీఆర్ఎస్ అధ్వర్యంలో ధర్నా చేపడుతున్న రైతులు

కల్వకుర్తిలో ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్దండ ఉపతాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్దండలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

టీయూఎఫ్ఐడీసీ నిధులతో కల్వకుర్తికి మహర్దశ

- క్రెడిట్ కేటీఆర్‌కే దక్కుతుంది
- పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

సీసీరోడ్డు పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

కల్వకుర్తి, జనవరి 6 : కేసీఆర్ ప్రభుత్వంలో పురపాలకశాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ సహకారంతోనే కల్వకుర్తి మున్సిపాలిటీ మహర్దశ చేకూరిందని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. టీయూఎఫ్ఐడీసీ నిధులు కల్వకుర్తి మున్సిపాలిటీకి రూ.10కోట్లు మంజూరు చేశారని, ఆ నిధుల తోనేమున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని ఆయన వివరించారు. సోమవారం పట్టణంలో 14, 22 వార్డులలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. కల్వకుర్తి అభివృద్ధికి క్రెడిట్ అంతా కేటీఆర్‌కే దక్కుతుందని ఆయన చెప్పారు. ప్రతివార్డులో లక్షల విలువ గత పనులు వేగంగా సాగుతున్నాయని, కేటీఆర్‌కు వార్డు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సూర్యప్రకాశ్‌రావు, బావండ్ల మంజూల, భోజిరెడ్డి, తాహేర్‌అలీ, శ్రీను, మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్, మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ విజయ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సాధిక్, రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, నగేశ్‌గౌడ్, శ్రీధర్, కిష్టయ్య, భగత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మల్లేశ్, బాలాగౌడ్, ప్రదీప్, ప్రశాంత్‌రెడ్డి, ముక్రం, జహంగీర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శ

కోడాడ– జడ్చర్ల జాతీయ రహదారిపై జూపల్లి సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తాండ్ర గ్రామానికి చెందిన రాంకోటి, కొట్ర గ్రామానికి చెందిన గణేశ్ కుటుంబాలను సోమవారం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పరామర్శించి బాధిత కుటుంబాలను ఓదార్చారు. రాంకోటి, గణేశ్ భౌతికకాయాలపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు రూ.5వేల చొప్పున రూ.10వేలను ఎడ్మకిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ నుంచి అందజేశారు.

కలెక్టరేట్‌ను ముట్టడించిన హమాలీలు

కలెక్టరేట్‌ను ముట్టడించిన సివిల్‌సప్లయి కార్మికులు

నాగర్‌కర్నూల్, జనవరి 6 : సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం సివిల్‌సప్లయి హమాలీలు కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతన రేట్ల మెరుపునకు జీవో విడుదల చేసి పెంచిన రేట్లను అమలు చేయాలన్నారు. రాష్ట్రంలోని పౌరసరఫరాల శాఖలో పనిచేస్తున్న సివిల్‌సప్లయ్ కార్మికులు పోరాటం చేసిన సందర్భంగా బోనస్‌ను రూ. 6500 నుంచి రూ.7500 పెంచి ఇస్తామని చెప్పిహామీ ఇచ్చి మూడు నెలలు కావస్తున్నా నేటికీ జీవో విడుదల చేయడం లేదన్నారు. సివిల్‌సప్లయ్ కార్మికులు చిందించిన చెమట చుక్కల కారణంగా ప్రజాపంపిణీ వ్యవస్థ పటిష్టంగా నడుస్తుందని, అలాంటివారికి న్యాయం చేయాల్సిందిపోయి ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షుడు బాలయ్య, పర్వతాలు, అశోక్, మధు పాల్గొన్నారు.

మల్లేశ్వరాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుతాం

- కలెక్టర్ సంతోష్


ఐలాండ్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

పెంట్లవెల్లి, జనవరి 6 : మండలంలోని మల్లేశ్వరం సమీపంలోని పెద్దగట్టు(ఐలాండ్)ను పర్యాటకంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ సంతోష్ అన్నారు. సోమవారం స్థానిక అధికారులతో కలసి మల్లేశ్వరం సమీపంలోని కృష్ణానదీతీరం వెంట పర్యటించారు. అనంతరం ఐలాండ్‌గా పిలువబడే పెద్దగట్టును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యాటకరంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని, మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు కృష్ణానది తీరం సమీపంలోని పలు ప్రదేశాలతో పాటు మల్లేశ్వరం సమీపంలోని పెద్దగట్టు స్థలాన్ని పరిశీలించారన్నారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ జయంతి, జిల్లా పర్యాటకశాఖాధికారి నర్సింహా, ఫారెస్ట్‌అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలి

నిరసనలు తెలుపుతున్న నాయకులు

బల్మూరు, జనవరి 6 : రైతుభరోసా ద్వారా ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాలని సీపీఎం నాయకులు శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలను రేవంత్ రెడ్డి అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లాల్‌అహ్మద్, బాబర్, ఆంజనేయులు, కృష్ణయ్య, పర్వతాలు తదితరులు ఉన్నారు.

PUBLIC NOTICE

It is here by informed to General public , My Client Nayini Venkat Reddy S/o Late Nayini Thimma Reddy, aged: 37 years, Occu: Business, R/o. H.No. 8-8-221/1/155, Plot No. B/155, Green Park Colony, Road No.10, Kharmanghat, Saroor Nagar Mandal, Ranga Reddy Dist, Telangana State (native of Rachalapally village, Urkonda Mandal, Nagarkurnool Dist) is the owner of the North Part in Open Plot No. 160 (West part) an admeasuring 135 Sq.Yards in Sy.Nos 410, 402, 403. 403/E4 ,Situated at, Rachalapally Road, Urkonda village Limits of Urkonda Mandal, Nagarkurnool Dist, Telangana State. But on 23-11-2024 while he was coming from Kalwa kurthy to Urkonda village in a RTC Bus at Urkonda Gate while get down from the bus he was lost/Mis-placed the above Open Plot Original Registered Sale Deed vide Document No. 8621/2022 and even after his through search and efforts it was not traced out and it is beyond recovery as such if anybody have seen or found the above mentioned Original Registered Sale Deed vide Document No. 8621/2022 the same may informed or handover to the below address, the informer will get appropriate reward.

J. SHANKARAIAH Advocate / Notary
Kalwakurthy Town & Mandal, Nagarkurnool Dist. TS
Cell Nos. 9394825107, 9110311077

SHRIRAM Finance **వాహనములు అమ్మబడును**

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1.	TS09UB1253	MARUTHI SWIFT DZIRE-BSIV	2016
2.	TS31T3769	ESCORTS 439 DS E2 (BRAND NAME -POWERTRAC) BSIIIA	2018

పై వాహనములు తేది : 07-01-2025 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
H.No. 9-47,9-48,9-49, 1st Floor, Vasavi Padmavathi Complex, పుల్లారెడ్డి హాస్పిటల్ ప్రక్కన, నాగర్‌కర్నూల్. సెల్ 9542518656

సర్వే పరిశీలన

ఊర్కొండ, జనవరి 6 : మండలంలోని ముచ్చర్లపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామాల్లో సోమవారం ఇందిరమ్మ ఇండ్లస ర్వేను ఎంపీడీవో క్రిష్ణయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇండ్ల సర్వేలో ఎలాంటి అవకతవకలు లేకుండా చేయాలన్నారు.

భూమిని చర్చికి కేటాయించాలి

అచ్చంపేట, జనవరి 6 : పట్టణంలోని సర్వే నెంబర్ 293, 68లోని స్థలాన్ని చర్చికి తిరిగి కేటాయించాలని వలపట్ల సీయోరను ఎంబీచర్చి క్రైస్తవులు సోమవారం అచ్చంపేట తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. 1953–54లో ప్రభుత్వం చర్చి అభివృద్ధికి సర్వేనెంబర్ 293లో 4.32ఎకరాలు, 68లో 1.32 ఎకరాల భూమిని కేటాయించారని, చర్చిపైన రిజిస్ట్రేషన్ చేసే అవకాశం లేనందున అప్పటి పాస్టర్ అయిన యూసుఫ్ పంతులు పేరున రిజిస్ట్రేషన్ చేశారని, కాలక్రమేణా ఆ భూమిని ఆయనవారసుల పేరునా మారుతూ వచ్చిందని తెలిపారు. భూమిని చర్చి సభ్యులు, నిర్వాహకులు క్రైస్తవులకు తెలియకుండా ఇతరులకు దొంగచాటుగా అమ్ముకున్నారని ఆరోపించారు. ప్రైవేటుభూమిగా చూపించి క్రయవిక్రయాలు చేశారన్నారు. సమావేశంలో ప్రభాకర్, ప్రవీణ్, జాన్‌రాజ్, ప్రసాద్, సుధాకర్, సుందర్‌రాజ్, పాల్గొన్నారు.

షరతులు లేకుండా రైతుభరోసా ఇవ్వాలి

చారకొండ, జనవరి 6 : ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని సీపీఎం జిల్లానేత బాలస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా కింద ఎకరాకు రూ. 15 వేలు అందిస్తామని చెప్పి కోతలు విధించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతుభరోసా ప్రతి రైతుకు అందించాలని డిమండ్ చేశారు.

జాతరకు ఏర్పాట్లు చేయాలి

అచ్చంపేట, జనవరి 6 : జాతరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో నిరంజన్‌షాపలిదర్గా జాతర, ఉమామహేశ్వరం బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్‌చైర్మన్ శ్రీనివాసులు, ఆలయ చైర్మన్ మాధవరెడ్డి, దర్గా చైర్మన్ రఫీ, సీఐ రవీందర్, డీఈ హేమలత, ఎక్సైజ్‌సీఐ కృష్ణయ్య, ఈవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

పశుసంపదను కాపాడుకుందాం

వెల్దండ, జనవరి 6 : రోగాలబారినుంచి పశుసంపదను కాపాడుకుందామని జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి జీవీ రమేశ్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్యాంసుందర్, విజయడైరీ దశరథం, మాజీ సర్పంచ్ గోరటి శ్రీను, ఎంపీటీసీ చక్రవర్తి గౌడ్, రైతులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు వెళ్లిన టీఎన్‌జీవో నేతలు

అచ్చంపేట, జనవరి 6 : టీఎన్‌జీవో నేతలు సోమవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. కేంద్ర కార్యాలయంలో సమావేశంలో ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ చేశారని తాలుకా అధ్యక్షుడు రాములు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు లింగయ్య, రాములు, సహాధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రతిభచాటిన విద్యార్థులు

బల్మూర్, జనవరి 6 : బాణాల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కరాటే, కుంఫూ, తైక్వాండో చాంపియన్ 2025లో జీడి మెట్లలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటారని హెచ్ఎం తిరుపతయ్య సోమవారం తెలిపారు. విద్యార్థులు చరణ్, గణేశ్, మొదటి స్థానంలో, ఉదయ్‌కుమార్, ఆంజనేయులు, జగన్ ద్వితీయస్థానంలో బహుమతులు గెలిచారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 6 : జిల్లా కేంద్రంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ ప్రజలు గమనించుకోవాలని ఇన్‌చార్జి ఏఈ మాన్యనాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్రగతి హాస్పిటల్ నుంచి శ్రీపురంరోడ్డు హనుమాన్ టెంపుల్ రూబీ గార్డెన్ వరకు విద్యుత్ మరమ్మతులు చేపట్టనుండడంతో మంగళవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంటలవరకు సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రగతి హాస్పిటల్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

ప్రజావాణికి 29 అర్జీలు

నాగర్‌కర్నూల్, జనవరి 6 : సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి 29 అర్జీలు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు నీతారామారావు, దేవసహాయంకి అర్జీలను స్వీకరించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలే తీసుకోవాలి

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 6 : జిల్లాలో పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలే తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందికొండ గీత, దేశ్యానాయక్ పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి రూ.25 లక్షలు

- నూతన భవనం ప్రారంభోత్సవంలో మంత్రి కృష్ణారావు

నాగర్‌కర్నూల్‌లోగ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కృష్ణారావు

నాగర్‌కర్నూల్/నాగర్‌కర్నూల్ రూరల్ జనవరి 6 : గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి తనవంతు సహాయ సహకాలు అందిస్తానని, జిల్లాలోని అందరూ ఎమ్మెల్యేల సహకారం ఉండాలని రాష్ట్ర మంత్రి కృష్ణారావు పేర్కొన్నారు. పాత వ్యవసాయ గోదాం స్థలంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని మంత్రి జూపల్లి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రంథాలయం ఉన్నత చదువులు చదివే విద్యార్థులు యువతీ యువకులకు ఎంతో ఉపయోగపడుతుందని, చదువుల తల్లిగా జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవడం సంతోషకరం ఉందన్నారు. గ్రంథాలయ సంస్థ అభివృద్ధి కోసం తనవంతుగా రూ.25 లక్షల రూపాయలను అందజేయనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కొత్త భవనంలో అన్ని రకాల పుస్తకాలు ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు నూతన గ్రంథాలయ చైర్మన్‌గా ఎంపికైన రాజేందర్‌ను ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, నారాయణరెడ్డి, వంశీకృష్ణ, మున్సిపల్ చైర్మన్ కల్పన, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహిళ సంక్షేమ ప్రభుత్వం

పెద్దకొత్తపల్లి, జనవరి 6 : మహిళల ఆత్మగౌరవాన్ని పెంచడంతో పాటు వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం 114మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు మంత్రి జూపల్లి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో బన్సీలాల్, మోహన్ ఉన్నారు.

పాఠశాల భవనాలను ప్రారంభించిన మంత్రి

కొల్లాపూర్‌రూరల్, జనవరి 6 : మండలంలోని సింగోటం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో రూ.40ల క్షతో నిర్మించిన నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టర్ బదావత్ సంతోశ్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మంత్రి విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించారు.

ప్రణాళికలు రూపొందించుకోవాలి

నాగర్‌కర్నూల్, జనవరి 6 : రైతులకు మేలు జరిగేలా వ్యవసాయ మార్కెట్ పాలక మండలి సభ్యులు ప్రణాళిక రూపొందించుకోవాలి మంత్రి కృష్ణారావు అన్నారు. సోమవారం సాయంత్రం వ్యవసాయ పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, వైస్‌చైర్మన్లుగా ఎన్నికైన రమణారావు, చిన్న జంగయ్యల తోపాటు డైరెక్టర్లచే ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, నారాయణరెడ్డి, వంశీకృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలయ ఈవోకు మెమో జారీ

కొల్లాపూర్, జనవరి 6 : సింగోటం గ్రామంలోని బ్రహ్మోత్సవాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌తో కలిసి సోమవారం రాత్రి లక్ష్మీ నర్సింహస్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఈ నెల 14 నుంచి 20 వరకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆర్డీవో బన్సీలాల్‌కు సూచించారు. ఆలయఖాతాలో రూ.60 లక్షలు ఉన్న తెప్పోత్సవం నిర్వహించే బోటుకుఎందుకు మరమ్మతులు చేపట్టలేదని నిర్లక్ష్యం వహించిన ఈవోకు వెంటనే మెమో జారీ చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. పీఆర్‌టీయూ క్యాలండర్, డైరీని మంత్రి జూపల్లి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచందర్‌రావు, ప్రధానకార్యదర్శి నరేందర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

గోదల్ నల్లచెరువు తూముకు గండి

నీటి వృథాను చూపిస్తున్న రైతులు

- నీటివృథాను అరికట్టాలని డిమాండ్

అచ్చంపేట, జనవరి 6 : బల్మూర్ మండలం గోదల్ గ్రామ నల్ల చెరువును అదే గ్రామానికి చెందిన అధికారపార్టీకి చెందిన మాజీ సర్పంచ్ తూము గండికొట్టినట్లు గ్రామస్తులు నాగిరెడ్డి, గోవుశివ, సత్యనారాయణ, నారయ్య, పుట్టలింగం తదితరులు తెలిపారు. సోమవారం రైతులు చెరువు వద్దకువెళ్లి పరిశీలించారు. గ్రామానికి చెందిన అధికారపార్టీ నాయకుడు చెరువులో తూము తీసి నీళ్లను బయటకు తీయడంతో పశువులు, మేకలకు ఇబ్బంది కావడంతో పాటు మత్స్యకారులు చేపల పెంపకానికి అవకాశం లేకుండా పోయిందని ఆరోపించారు. చెరువులో నీళ్లు లేకపోతే చుట్టుప్రక్కల బోర్లలో నీళ్లు లేక ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. చుక్కారెడ్డి అనే వ్యక్తి తన పొలం సాగుచేసుకునేందుకు చెరువులో నీళ్లు లేకుండా చేయాలనే కుట్రతో ఈ పని చేశాడని తెలిపారు. చెరువుకింద పొలాలు సాగుచేశాము ఇప్పుడు నీళ్లు తీసుంటే మా పొలాలు నీళ్లు లేక ఎండిపోయే అవకాశం ఉందన్నారు. కావున మాకు తూము మూసి చెరువులో నీళ్లు నిల్వ ఉండేవిధంగా చూడాలని గ్రామస్తులు కోరారు.

టెక్నికల్‌కోర్సు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలి

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 6 : టైలరింగ్, డ్రాయింగ్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు జనవరి 11 నుంచి నిర్వహించనున్నట్లు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని డీఈవో రమేశ్‌కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ, డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు జనవరి11 నుంచి 17వతేదీవరకు, డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు 11, 12, 16 ,17 తేదీల్లో ఉదయం, మధ్యాహ్నం ఉంటాయన్నారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్ పరీక్షలు జనవరి 11వ తేదీన (ఒక రోజు) ఉదయం మధ్యాహ్నం రెండుపూటలు నిర్వహిస్తామన్నారు. హయ్యర్ పరీక్షలు జనవరి 16వ తేదీ నుంచి ఉదయం మధ్యాహ్నం 16వ తేదీ ఉదయం జరుగుతాయని పేర్కొన్నారు. హాల్‌టికెట్లను జనవరి 5వతేదీనుంచి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్ఈ.తెలంగాణ.జీవోవీ. ఇన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

పాఠశాలలకు బెంచీలు వితరణ.

కోడేరు, జనవరి 6 : మండలంలోని నర్సాయపల్లిలో జిల్లా ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సింగిల్‌విండో మాజీ చైర్మన్ బుచ్చారెడ్డి తన భార్య కీశే. సుగుణమ్మ , వరల క్ష్మమ్మల జ్ఞాపకార్థం సాయిఅభిగ్న తండ్రీ